

# SKR COLLEGE FOR WOMEN,RAJAMAHENDRAVARAM

## DEPARTMENT OF TELUGU

## BEST PRACTICE

---

## Title of the Practice: అచ్చతెలుగు-పలుకు

## Objectives of the Practice:

~ తెలుగు భాషలోని అచ్చతెలుగు పదాలను విద్యార్థులకు నేర్పించుట.


~ తెలుగు భాషలోని స్వచ్ఛతను,సరళతను పరిచయంచేయుట

## The Context:

మాతృభాష తెలుగు అయినప్పటికీ తెలుగు తప్ప అన్ని భాషల పదాలనూ నిత్యవ్యవహారంలో వాడేస్తున్నాము.అందుకే విద్యార్థులకు అచ్చతెలుగు పదాలను నేర్పించాలనే ఆలోచన కలిగి ఆ దిశగా అడుగులు వేయడం జరిగింది.

అందులో భాగంగా కొన్ని అచ్చతెలుగు పదాలను సేకరించి విద్యార్థులచేత రోజుకి ఐదు పదాలను అభ్యాసం చేయించాము.తత్సమాలను,తద్భవాలను కాకుండా అచ్చతెలుగు పదాలను మన నిత్యవ్యవహారంలోని కొన్ని మాటలను నేర్పించుట.

ఇది విద్యర్థులకు ఆటవిడుపుగానే కాక తెలుగు పదసంపద కూడా వారికి అందుతుంది.



Apartments.. దొంతిల్లులు,, మేడ పై గూడులు
లే అవుట్... నేల మట్టు,వెలి నెలవు
రేడియో..మిన్నులువు
టెలిఫోన్...ఎడ పలుకి
Cell... చే పలుకీ
టచ్ ఫోన్.. తాకు పలుకి
స్మార్ట్ ఫోన్..నును పలుకి, సోకు పలుకి
వస్తువు.. ముట్టు.ఉరువు
సాఫ్ట్ వేర్..నునురువు
హార్డ్వేర్..కట్కురువు, కటుకురువు
బెర్తులు.. మెత్తలు
వార్త... సోద. సొద,పొల్లు,
రోజు....పొద్దు,నాడు
Missed call.. దూసు పిలుపు
Incoming call.... రా పిలుపు
ఔట్ గోయింగ్ కాల్... పో పిలుపు

ఇటువంటి కొన్ని అచ్చతెలుగు పదాలను సేకరించడం జరిగింది.ఈ కృషిలో తెలుగు శాఖ అధ్యాపకులందరూ తమవంతు సేవ చేస్తున్నారు.


## The Practice:

అచ్చతెలుగు పదాలను నేర్పి,వాళ్ళచేత అనిపించుట.

వ్యవహారంలో వాటిని ప్రయోగించేలా ప్రోత్సహించుట.

తెలుగు నుడికారపు సొగసుని గుర్తించేలా తెలియజెప్పుట.సరళతను అలవాటు చేయుట.

## Evidence of Success:









## Problems Encountered and

## Resourses Required:

అచ్చతెలుగు పదాలను సృజించుట కష్టమైన విషయం. యేది తత్సమమో,యేది పరభాషా పదమో తెలియనంతగా పదాలను తెలుగు చేసేసుకున్నము.మాట్లాడేది అంతా తెలుగు అనే అనుకుంటున్నాము.

అసలు తెలుగు మాట్లాడటమే నామోషీగా భావించే ఈ రోజుల్లో కనీసపు తెలుగు మాట్లాడుతున్నరని సంతోషించాలో,అచ్చతెలుగు పదాలు కనుమరుగవ్తున్నయని విచారించాలో తెలీని స్థితి.అలాంటప్పుడు తెలుగు భాషాభిమానులుగా,తెలుగు అధ్యాపకులుగా మావంతు కృషి చేస్తున్నప్పటికీ  అచ్చతెలుగు పదాలను సేకరించడం కష్టతరమైన పని.

అలాగే అచ్చతెలుగు పదాలకు సరైన నిఘంటువులు కూడా అందుబాటులో లేకపొవుట...విస్తారంగా లేకపొవుట. యేమైన ఈ విషయకంగా కృషి ఇంకా జరగవలసి వుంది.  ముఖ్యంగా వ్యవహర్తలు అచ్చతెలుగు పదాలను వాడుకలో వాడకపోవడం పెద్ద ఆటంకం.